## ఎస్సై రహీం సేవలు మరువలేనివి

**- మండల కాంగ్రెస్ నాయకులు**



**టీ మీడియా, మే 20, కామేపల్లి:** పోలీస్ శాఖలో మచ్చ లేకుండా, ఉన్నతాధికారులతో, ఎలాంటి విభేదాలు లేకుండా, రాజకీయ నాయకులను కూడా సమన్వయం చేసుకుంటూ, సమాజసేవే పరమావధిగా భావించి పోలీస్ శాఖలో ఒక ప్రత్యేకమైన ముద్ర వేసుకున్న మంచి వ్యక్తి ఎస్సై రహీం గారి సేవలు మరువలేనివని కామేపల్లి మండలానికి చెందిన జిల్లా కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. బుధవారం నాడు కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలోని డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ ఇంటి వద్ద కాంగ్రెస్ నాయకులు మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా కార్యదర్శి షేక్ పతే మహమ్మద్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గుజ్జర్లపూడి రాంబాబు, ఏపూరి మహేందర్, టి పి సి సి మెంబర్ పుచ్చకాయల వీరభద్రం తదితర నాయకులఆధ్వర్యంలో ఎస్సై రహీం – జరీనా బేగం దంపతుల పదవి విరమణ సన్మాన మహోత్సవం ఘనంగా జరిగింది.


Digital, tmedia.net.in

# టీ-మీడియా

ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 132
సంచిక : 247
పేజీలు : 3
గురువారం, మే 21, 2026

GSTIN: 36FDKPS1308P1ZX | Analytics ID: UA-194163459
Domain ID : DC7812B9B3101414BB98847D724E48B3A-IN


# కాంట్రాక్టు ఫార్మింగ్ మాఫియా

### -10 ఏళ్లుగా 60 వేల ఎకరాల్లో..

### -ఏటా 1000కోట్ల అక్రమ దందా

**టీ మీడియా,మే20 ,ఖమ్మం/సత్తుపల్లి:** ఉమ్మడి జిల్లా అభివృద్ధి ప్రదాతగా పేరొందిన మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అధికారాన్ని ఉపయోగించి రైతులకు మేలు చేసే పనులు చేస్తుండగా, మరోవైపు దళారులు మాత్రం "కాంట్రాక్టు ఫార్మింగ్" ముసుగులో రైతులను నిలువునా దోచుకుంటున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో "కాంట్రాక్టు ఫార్మింగ్" పేరుతో గత 10 ఏళ్లుగా సాగుతున్న అక్రమ దందా బట్టబయలైంది. చట్టబద్ధత లేకుండా, కంపెనీ ప్రతినిధులు కాకుండానే దళారులు ఏటా ?100 కోట్లకు పైగా వ్యాపారం చేస్తూ రైతులను నిలువునా దోచుకుంటున్నారు.

**దందా తీరు -- షాకింగ్ వాస్తవాలు**

కంపెనీ ప్రతినిధులు కాదు, దళారులే సూత్రధారులుప్రతి ఏడాది కోట్ల రూపాయల కాంట్రాక్టు ఫార్మింగ్ చేస్తున్న వ్యక్తులకు విత్తన కంపెనీలతో అధికారిక సంబంధమే లేదు. సత్తుపల్లికి చెందిన 'రావు' అనే వ్యక్తి సామాన్య రైతు నుండి దళారీగా మారి నేడు ?100 కోట్ల ఆస్తులు కూడబెట్టాడు.మూడు నియోజకవర్గాల్లో నెట్‌వర్క్ద్వారా, సత్తుపల్లి, పాలేరు నియోజకవర్గాల్లో ఇతను అనధికార వ్యక్తులను నియమించి చట్ట విరుద్ధ ఒప్పందాలు చేయిస్తున్నాడు. రైతులను బెదిరించి పంటను తక్కువ ధరకు లాక్కుంటున్నారు.కలర్ జిరాక్స్ అగ్రిమెంట్లురఘునాథపాలెం మండలంలో ఒక దళారీ ఏకంగా కలర్ జిరాక్స్ స్టాంపు పేపర్‌పై రైతులతో పత్రాలు రాయించాడు. అవి కూడా ప్రభుత్వం నిర్దేశించిన ఫార్మెట్‌లో లేవు. ఒక్క అధికారిక ఒప్పందం కూడా లేదు.

**60 వేల ఎకరాల్లో మాఫియా**

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సుమారు 50 మంది దళారులు 60 వేల ఎకరాల్లో 10 ఏళ్లుగా ఈ చట్ట విరుద్ధ కాంట్రాక్టు ఫార్మింగ్ చేస్తున్నారు. రైతు ఆందోళన చేస్తే 2 రోజులు హడావిడి చేసి, ఆ తర్వాత "షరా మామూలే" అన్నట్లు యధావిధిగా దందా కొనసాగిస్తున్నారు.

**బంధువులే రక్షకులు**

ప్రధాన దళారీ బంధువుల్లో కొందరు "రైతు నేతలు"గా చలామణీ అవుతూ అతనికి రక్షణ కవచంగా నిలుస్తున్నారు. ఫిర్యాదులు బయటకు రాకుండా అడ్డుకుంటున్నారు.

**మూడు నియోజకవర్గాల్లోరావు' నెట్‌వర్క్**

సత్తుపల్లి త్తుపల్లి, పాలేరు నియోజకవర్గాల్లో ఇతను అనధికార వ్యక్తులను నియమించి చట్ట విరుద్ధ ఒప్పందాలు చేయిస్తున్నాడు.

**.కలర్ జిరాక్స్ అగ్రిమెంట్లు**

రఘునాథపాలెం మండలంలో ఒక దళారీ ఏకంగా కలర్ జిరాక్స్ స్టాంపు పేపర్‌పై రైతులతో పత్రాలు రాయించాడు. అవి కూడా ప్రభుత్వం నిర్దేశించిన ఫార్మెట్‌లో లేవు. ఒక్క అధికారిక ఒప్పందం కూడా లేదు.. రైతు ఆందోళన చేస్తే 2 రోజులు హడావిడి చేసి, ఆ తర్వాత "షరా మామూలే" అన్నట్లు యధావిధిగా దందా కొనసాగిస్తున్నారు.

**అధికారుల అండదండలు?**

కొణిజర్ల లాంటి చోట ఒకే వ్యక్తి 5 ఏళ్లుగా ఏవోగా పనిచేయడం వ్యవసాయ శాఖ పరిస్థితికి అద్దం పడుతోంది. పట్టించుకోవాల్సిన అధికారులు చోద్యం చూస్తుండటం పలు అనుమానాలకు తావిస్తోంది.బంధువులే రక్షకులుప్రధాన దళారీ బంధువుల్లో కొందరు "రైతు నేతలు"గా చలామణీ అవుతూ అతనికి రక్షణ కవచంగా నిలుస్తున్నారు. ఫిర్యాదులు బయటకు రాకుండా అడ్డుకుంటున్నారు.

**రైతుకు అన్యాయం ఎలా?**

రైతుకు: క్వింటాలు మొక్కజొన్నకు ?3,000 దళారీ అమ్మేది: విత్తన కంపెనీలకు ?8,000 -- ?13,000 నికర లాభం: క్వింటాలుకు ?5,000 -- ?10,000 దళారీ జేబులోకి అంటే 60 వేల ఎకరాల్లో ఏటా వందల కోట్ల రూపాయలు రైతుకు రావాల్సిన సొమ్ము దళారులు స్వాహా చేస్తున్నారు





వ్యవసాయ భూమి అద్దె ఒప్పంద పత్రం
(Agricultural Land Lease Agreement)

కాంట్రాక్ట్ ఫార్మింగ్ అగ్రిమెంట్ డ్రాఫ్ట్

మిగతా 3లో

# హత్య కేసు నిందితుడిని అరెస్ట్

**-ఏసీపీ సాదుల సారంగపాణి**

**టీ మీడియా, మే 20,మధిర :** గోపిశెట్టి కల్పన హత్య కేసును మధిర రూరల్ పోలీసులు ఐదు రోజుల్లో ఛేదించి, నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు వైరా ఏసీపీ సాదుల సారంగపాణి తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని మధిర రూరల్ సీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన కేసు వివరాలను వెల్లడించారు. మధిర రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కృష్ణాపురం గ్రామ సమీపంలోని నక్షత్ర ఓపెన్ వెంచర్ ప్రాంతంలో ఈ నెల 15న గోపిశెట్టి కల్పన హత్యకు గురైనట్లు తెలిపారు. మహిళ హత్య కేసును మధిర రూరల్ పోలీసులు ఐదు రోజుల్లోనే ఛేదించి నిందితుడిని అదుపులోకి తీసుకున్నట్లు పేర్కొన్నారు .ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎన్టీఆర్ జిల్లా గంపలగూడెం మండలం మేడూరు గ్రామానికి చెందిన గోపిశెట్టి కల్పన (28) కనిపించడం లేదని ఆమె సోదరుడు గోపిశెట్టి సాయిరామ్ అలియాస్ సాయి ఈ నెల 16న గంపలగూడెం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు ఆధారంగా గంపలగూడెం పోలీసులు కల్పన సెల్‌ఫోన్ సిగ్నల్‌ను ట్రాక్ చేయగా, అది మధిర పరిసర ప్రాంతాల్లో ఉన్నట్లు గుర్తించి మధిర రూరల్ పోలీసులకు సమాచారం అందించారు.కల్పన ప్రైవేట్ ఫైనాన్స్ సంస్థలో ఉద్యోగం చేస్తూ ప్రతిరోజులాగే మే 15న ఉదయం మేడూరు నుంచి మధిరకు విధులకు వెళ్తున్నానని ఇంటి నుంచి బయలుదేరినట్లు తెలిపారు. అయితే ఆ రోజు ఆమె కార్యాలయానికి హాజరు కాలేదని సహోద్యోగుల ద్వారా కుటుంబ సభ్యులకు సమాచారం అందింది. అదే రోజు యార్లగడ్డ




చెన్నారావు అనే వ్యక్తి "మీ అక్క నా దగ్గర ఉంది.. మాట్లాడుకోవాలి" అంటూ ఫోన్ సందేశం పంపినట్లు ఫిర్యాదుదారు పేర్కొన్నాడు. అనంతరం సెల్‌ఫోన్ సిగ్నల్ ఆధారంగా గాలింపు చేపట్టగా, కృష్ణాపురం గ్రామ శివారులోని నక్షత్ర ఓపెన్ వెంచర్ ప్రాంతంలో కల్పన మృతదేహం లభ్యమైందని తెలిపారు. ఆమె మెడ, నోటి చుట్టూ చున్నీ బిగించి హత్య చేసినట్లు గుర్తించిన పోలీసులు, మధిర రూరల్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.దర్యాప్తులో భాగంగా సాక్షులను విచారించగా, నిందితుడు యార్లగడ్డ అంకుశరావు అలియాస్ చెన్నారావు (30), కనుమూరు గ్రామం, గంపలగూడెం మండలం, ఎన్టీఆర్ జిల్లా వాసి అని వెల్లడైంది. మృతురాలితో అతడు సన్నిహిత సంబంధం కొనసాగిస్తున్నట్లు, వ్యక్తిగత సంబంధాల విషయంలో ఇద్దరి మధ్య తరచూ వివాదాలు జరుగుతున్నట్లు విచారణలో తేలినట్లు ఏసీపీ తెలిపారు. కేసు నమోదు అనంతరం నిందితుడి కోసం మూడు

మిగతా 3లో




## చరిత్ర తిరగరాయాలి కేసిఆర్‌ను సీఎం చేయాలి

**- మాజీ ఎంపీ నామ**

**టీ మీడియా,మే20, ఖమ్మం:**కేసీఆర్ పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ పార్టీకి బలం అని కార్యకర్తలు, నాయకులే బలగమని అని బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. బుధవారం నాడు ఖమ్మంలోని తెలంగాణ భవన్ నందు ఎమ్మెల్సీ, పార్టీ ప్రధాన కార్యదర్శి తక్కెళ్లపల్లి రవీందర్ రావు అధ్యక్షతన ఖమ్మం, మధిర, వైరా, ఇల్లందు నియోజకవర్గాల సభ్యత్వ నమోదు మండల ఇంచార్జ్‌ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్రలతో కలిసి మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అభివృద్ధికి కేసిఆర్ చేసిన కృషిని కొనియాడారు. మరల చరిత్ర తిరగరాసి కేసిఆర్‌ను ముఖ్యమంత్రిగా చేయాలని పిలుపునిచ్చారు. సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతంగా ముందుకు తీసుకువెళ్లాలని సూచించారు. లక్షలాది మంది కార్యకర్తల బలం ఒక్క బీఆర్ఎస్ పార్టీకే సొంతమన్నారు. పార్లమెంట్‌లో తెలంగాణ బిల్లు ప్రవేశపెట్టిన సమయంలో తాను తొలి ఓటు వేశానని, ఆ సందర్భానికి కేసిఆర్ సాక్షిగా ఉన్నారని గుర్తుచేశారు. గత రెండు దశాబ్దాలుగా

మిగతా 3లో

## భర్త పై భార్య హత్యయత్నం



**టీ మీడియా ,మే 20, కూసుమంచి:**కట్టుకున్న భర్త, పిల్లాపాపలతో నిండు నూరేళ్లు కలిసి సంతోషంగా జీవించాల్సింది పోయి, భర్తపై భార్య కత్తితో దాడి చేసి హత్యాయత్నం కి పాల్పడిన దుశ్చర్య సంఘటన బుధవారం కూసుమంచి మండలం గోరియలపాడు తండా లో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం గోరిలపాడు తండాకి చెందిన బానోతు వీరన్న, మండలంలోని మునిగేపల్లి గ్రామానికి చెందిన రాంబాబు తో గత కొంతకాలంగా పరిచయం ఉంది ఈ నేపథ్యంలో వీరన్న ఇంటికి రాంబాబు తరచూ వచ్చేవాడు. ఈ క్రమంలో వీరన్న భార్య రుక్కమ్మతో, రాంబాబు చనువుగా ఉంటుండగా, వారి కుటుంబ సభ్యుల మధ్య తరచూ గొడవలు జరిగేవి. కాగా మంగళవారం రాత్రి (19 వ తేదీ రాత్రి) వీరన్న ఇంట్లో గొడవ జరిగినట్లు తెలిసిందని పోలీసులు తెలిపారు. మంగళవారం రాత్రి సమయములో వీరన్న పై గుర్తుతెలియని పరిస్థితుల్లో కత్తితో దాడి జరగగా, తలకి తీవ్రమైన గాయాలయ్యాయి. బుధవారం ఉదయం గాయాల పాలై నా వీరన్నను గమనించిన కుటుంబ సభ్యులు 108 లో ఖమ్మం ఆసుపత్రికి తరలించారు. వీరన్న భార్య రుక్కమ్మ, రాంబాబు లు మంగళవారం రాత్రి నుంచే పరారీలో ఉన్నారు. ఈ ఘటనపై బానోతు వాసు ఫిర్యాదు మేరకు కూసుమంచి పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తూ, రుక్కమ్మ, రాంబాబు కోసం గాలింపు చర్యలు చేపట్టారు.



## మిషన్ భగీరథ త్రాగునీటి

## సరఫరాను పరిశీలించిన అధికారులు

**టీ మీడియా,మే20,సింగరేణి(కారేపల్లి):**సింగరేణి గ్రామ పంచాయతీలో మిషన్ భగీరథ త్రాగునీటి సరఫరాను అధికారులు పరిశీలించారు.సింగరేణి సర్పంచ్ మేదరి వీర ప్రతాప్ వారితో మాట్లాడుతూ గ్రామంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో కలిసి చర్చించారు.ఈ సందర్భంగా గ్రామంలోని పాత వాటర్ ట్యాంక్ వద్ద మరో కొత్త ట్యాంక్ నిర్మాణం అవసరం ఉందని ఇన్చార్జ్ ఎంపీడీవో మల్లెల రవీంద్ర ప్రసాద్ అభిప్రాయపడ్డారు. మిషన్ భగీరథ అధికారంతో చర్చించి ప్రతిపాదనలు పంపాలని ఆదేశించారు.గ్రామ పంచాయతీ పరిధిలోని అన్ని ఇళ్లకు మిషన్ భగీరథ నీరు సక్రమంగా అందే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.అలాగే పైపులైన్ లీకేజీలు,మోటార్ రిపేర్లు తక్షణమే చేపట్టాలని పంచాయతీ సిబ్బందికి సూచనలు చేశారు.గ్రామంలో ఎటువంటి నీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జి ఎంపీడీవో మల్లెల రవీంద్ర ప్రసాద్,ఆర్డబ్ల్యూఎస్ డిప్యూటీ ఈఈ డి.నరసింహారావు,ఏఈఈ ఎస్.నరేందర్ రావు, సింగరేణి సర్పంచ్ మేదరి వీర ప్రతాప్ (టోనీ), గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## కాలం రవీందర్ రెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే

**టీ మీడియా ,మే 20ం కురవి:**ఖమ్మం ఆరోగ్య హాస్పిటల్ లో గుండెపోటుతో చికిత్స పొందుతున్న డోర్నకల్, కురవి, సీరోలు మండలాల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాలం రవీందర్ రెడ్డి ని డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోతు రామచంద్రనాయక్పరామర్శించారు, వారి సతీమణి మరిపెడ మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీమతి కాలం సునీత రెడ్డి తో మాట్లాడి డాక్టర్లను సంప్రదించి ఆరోగ్య వివరాలు తెలుసుకున్నారు . ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, అంబరీష, రామ్ లాల్, అశోక్, తాళ్లూరి హనుమ, కాలా సుమేర్ జైన్, గుండెగాని వెంకన్న, ఆంగోత్ సురేష్ , గుండె గాని బాబురావు,తదితరులు పాల్గొన్నారు.

# చేపలు అధిక ఉత్పత్తి చేయాలి

### ప్రొఫెసర్. డాక్టర్. చంద్రావతి



**టీ మీడియా, మే 20,కూసుమంచి:** మానవ జీవనావళికి చేప మాంసం ఎంతో ప్రాధాన్యమైనదని, మార్కెట్ డిమాండ్ మేరకు చేపలు అధిక ఉత్పత్తి చేయాలని మామునూరు అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ చంద్రావతి సూచించారు. పాలేరు మత్స్య పరిశోధన కేంద్రంలో జలాశయములో చేపల పెంపకం యాజమాన్య పద్ధతులు అంశంపై మత్స్యకారులకు జరిగిన శిక్షణలో ఆమె పాల్గొని మాట్లాడారు. అన్నింటికంటే చేపలు చౌకగా లభిస్తాయని, చేపలు మాంసకృతులు ఏమైనా ఆమ్లాలు విటమిన్లు క్రొవ్వు పదార్థాలు అధికంగా ఉన్నందున మానవ ఆరోగ్యానికి ఎంతో దోహదం చేస్తాయని ఆమె పేర్కొన్నారు. శాస్త్రీయ పద్ధతిలో మేలుకువలు పాటించి చేపల సాగు చేస్తే ఆర్థిక అభివృద్ధి సాధించవచ్చు అని, అందుకు ఈ శిక్షణతో మత్స్యకారులు చేపల సాగు చేసేందుకు ముందుండాలని డాక్టర్ చంద్రావతి పిలుపునిచ్చారు. జిల్లా మత్స్యశాఖ అధికారి పి శివప్రసాద్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ పథకాల ద్వారా అందిస్తున్న సబ్సిడీ రుణాలు అలాగే బ్యాంకుల ద్వారా అందించే రుణాలను వినియోగించుకొని మత్స్యకారులు రైతులు చేపల సాగు చేసి మరింత ఆర్థిక అభివృద్ధి సాధించాలని కోరారు.,మత్స్య పరిశోధన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త అధిపతి డాక్టర్ శ్యాంప్రసాద్ మాట్లాడుతూ ఇప్పటికే తమ కేంద్రం ద్వారా 4 వేల మందికి శిక్షణ ఇచ్చామని, మత్స్యకారులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని చేపల సాగు చేపడతారని తమ ఆశాభావం వ్యక్తం చేశారు. శిక్షణలో నేర్చుకున్న ప్రతి విషయాన్ని సహచరులకు బంధుమిత్రులకు తెలియపరచాలని శ్యాంప్రసాద్ కోరారు. శాస్త్రవేత్త జి గణేష్ మాట్లాడుతూ మచ్చరంగంలో సాగుకు రాష్ట్ర దేశ స్థితిగతులు నీటి వనరులు భవిష్యత్తు కార్యాచరణ పై వివరంగా చెప్పారు. మత్స్య శాస్త్రవేత్త బి రవీందర్ మాట్లాడుతూ దాడిలో చేపలు సాగు చేసేందుకు ముందుగా స్థలం ఎంపిక దడినిర్మానం కంచ నిర్మాణం చేయు విధానం మేలైన యాజమాన్య పద్ధతుల గురించి చెప్పారు .ప్రొఫెషనల్ సిగ నాగరాజు మాట్లాడుతూ జలాశయాలు చేపలకు సర్వసాధారణంగా వచ్చే వ్యాధులు వాటి నివారణ గురించి క్లుప్తంగా వివరించారు.ఈ శిక్షణలో భద్రాద్రి కొత్తగూడెం మహబూబాబాద్ నాగర్ కర్నూల్ వరంగల్ ఖమ్మం జిల్లాల నుండి మొత్తం 25 మంది పాల్గొన్నారు. శిక్షణ అనంతరం మత్స్యకారులకు ప్రశంస పత్రాలు, వలలు సీసం బెండులు అందజేశారు.




## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**టీ మీడియా, మే 20 ,కురవి:** ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలో కురవి టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నారాయణ రాజేందర్ కుమార్ ఆధ్వర్యంలో . లబ్ధిదారులు దడిగల వీరన్న,కందగట్ల ఊర్మిళ, చల్ల రాజు, గుమ్మల సత్యనారాయణ. సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి ఆవిరమోహన్ రావు, కురవి మేజర్ గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ ఎర్ర నాగేశ్వరరావు, కురవి వీరభద్ర స్వామి ఆలయ ధర్మకర్త బాలగాని శ్రీనివాస్, కురవి మండలం యూత్ అధ్యక్షుడు డాక్టర్ దడిగల శరత్ కుమార్, కురవి కాంగ్రెస్ నాయకులు తరాల వీరన్న, సంగెం నాగరాజు, సూదన పల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు గాండ్ల సతీష్, సుదనపల్లి కాంగ్రెస్ నాయకులు రాజుతదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ ను సందర్శించిన జిల్లా ఎస్పీ

### -నిత్యం అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలి

**టీ మీడియా,మే20, పాల్వంచ** : జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పాల్వంచ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు.అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి పలు సూచనలు చేశారు.పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని,వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు.అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.పోలీస్ స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.రోడ్డు ప్రమాదాలు,సైబర్ నేరాలపై నిత్యం పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలలో లోని ప్రజలకు అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని సూచించారు.పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు,సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్వంచ సీఐ సతీష్ కుమార్,ఎస్సైలు టి.నాగరాజు జీ.విజయ, మరియు సిబ్బంది పాల్గొన్నారు.





## గంగాదేవి గుట్టను మళ్లీ త్రవ్వేందుకు ప్రయత్నం

### గ్రామస్థుల అడ్డుకోవడంతో వెనుదిరిగిన కాంట్రాక్టర్

**టీ మీడియా,మే20,సింగరేణి(కారేపల్లి):**సింగరేణి మండలం గుట్టకింద గుంపు పంచాయతీ పరిధిలో ఉన్న గంగాదేవి గుట్టను గోదాం నిర్మాణం పేరుతో అక్రమంగా త్రవ్వి మట్టిని అమ్ముకునేందుకు సంబంధిత కాంట్రాక్టర్ మరోసారి ప్రయత్నించిన ఘటన కలకలం రేపింది.శుక్రవారం జేసీబీతో గుట్ట వద్దకు చేరుకున్న కాంట్రాక్టర్ పనులు ప్రారంభించగా,విషయం తెలుసుకున్న గ్రామస్థులు అక్కడికి చేరుకొని మట్టి తవ్వకాలను అడ్డుకున్నారు.దీంతో కాంట్రాక్టర్ జేసీబీతో అక్కడి నుంచి వెనుదిరిగిపోయాడు.ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ.. ప్రకృతి అందాలకు నిలువెత్తు నిదర్శనంగా ఉన్న పచ్చటి గంగాదేవి గుట్టను గోదాం పేరుతో త్రవ్వడం సహించబోమన్నారు.గుట్టను ధ్వంసం చేసి మట్టిని అక్రమంగా తరలించే ప్రయత్నాలను ఇకపై అడ్డుకుంటామని హెచ్చరించారు.వెంటనే సంబంధిత అధికారులు జోక్యం చేసుకొని కాంట్రాక్టర్పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



## రసాయన ఎరువుల వాడకం తగ్గించాలి

**టీ మీడియా, మే 20 ,కురవి:**ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం, కృషి విజ్ఞాన కేంద్రం (మల్యాల) ఆధ్వర్యంలో '99 ప్రజాపాలన'లో భాగంగా బుధవారం కురవి గ్రామంలోని రైతు వేదిక లో "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" అనే కార్యక్రమాన్ని నిర్వహించారు.సేంద్రీయ ఎరువుల ప్రాముఖ్యత కృషి విజ్ఞాన కేంద్రం , ఉద్యానవన శాఖ శాస్త్రవేత్త ఎల్. సుహాసిని మాట్లాడుతూ.. రైతులు యూరియా , ఇతర రసాయనిక మందుల వాడకాన్ని తగ్గించాలని కోరారు. యూరియాకు ప్రత్యామ్నాయంగా వర్మీ కంపోస్ట్, పశువుల ఎరువు, కంపోస్ట్, మొక్కల నుండి తీసే నూనెలు, చెక్కలను వాడాలని సూచించారు.ఎవో. నర్సింహా రావు మాట్లాడుతూ –నేల ఆరోగ్యం – పర్యావరణ పరిరక్షణ పంట అవశేషాలను తగులబెట్టడం వల్ల నేలలోని సేంద్రీయ కార్బన్ తగ్గిపోతుందని హెచ్చరించారు. అలాగే ఎఇవో, రాజేశ్వరి వివిధ ప్రభుత్వ సబ్సిడీల వివరాలను వెల్లడించారు. హెచ్ఇవో విజయపాల్ రెడ్డి – ఆయిల్ పామ్ లో సబ్సిడీ వివరాలు గురించి వివరించారు.ఈ కార్యాక్రమం లో ప్రజాప్రతినిధులు, ఎఇవో,హెచ్ఇవోరైతులు పాల్గొన్నారు.

# కాంట్రాక్టు ఫార్మింగ్ మాఫియా

**మొక్కజొన్న కాంట్రాక్టు ఫార్మింగ్**

మొక్కజొన్న పౌల్ట్రీ ఫీడ్, స్టార్చ్, ఎథనాల్, కార్న్ ఫ్లేక్స్ కంపెనీలకు ముడిసరుకు. అందుకే కార్గిల్, గోద్రెజ్ అగ్రోవేట్, సుగుణ, నూజివీడు, శాంతి ఫీడ్స్ లాంటి కంపెనీలు మొక్కజొన్నకు కాంట్రాక్టు ఫార్మింగ్ చేస్తూ యి. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటకలో ఇది కామన్.

**ఒక్క ఒప్పందం కూడా లేదు**

చట్ట ప్రకారం రైతులతో లిఖిత పూర్వక ఒప్పందాలు చేసుకోవాలి. కానీ ఇతను ఎక్కడా రైతులతో అధికారికంగా ఒప్పందాలు చేసుకున్న దాఖలాలు లేవు. అంతా మౌఖికంగానే, బెదిరింపులతోనే వ్యవహారం నడుస్తోంది. అయినా క్వింటాలుకు ?5-10 వేల చొప్పున లాభం దళారీ ఖాతాలోకి వెళ్తోంది.

**కాంట్రాక్టులో ఉండే ముఖ్య నిబంధనలు**

అంశంసాధారణంగా ఎలా ఉంటుందివిత్తనంకంపెనీ హైబ్రిడ్ విత్తనం సప్లై చేస్తుంది. నూజివీడు900మ్ గోల్డ్, పయనీర్ 3396 లాంటి వంగడాలు. ధర ఒప్పందంలో సర్దుబాటు చేస్తారు.సాగు పద్ధతికంపెనీ అగ్రోనామిస్ట్ సలహా పాటించాలి. ఎరువులు, పురుగు మందులు, నీటి యాజమాన్యం మీద గైడెన్స్ ఇస్తారు.పరిమాణం ఒ నాణ్యతఎకరానికి ఎన్ని క్వింటాళ్లు ఇవ్వాలి అనేది ఫిక్స్ చేస్తారు. తేమ 14% లోపు, విరిగిన గింజలు 2% లోపు, అఫ్లాటాక్సిన్ లిమిట్ లోపు ఉండాలి.ధరపంట కోసే సమయానికి ఎం ఎస్ పి కంటే 5-10% ఎక్కువ లేదా ఫార్ములా బేస్డ్ ప్రైస్. ఉదా: "ప్రతి క్వింటాల్‌కు ఎ పి ఎం సి రేట్ ం రూ. 100 బోనస్".

ధర పంట వేసే ముందే రాతపూర్వకంగా ఉంటుంది.కొనుగోలు గ్యారంటీఒప్పంద నాణ్యత పాటిస్తే కంపెనీ మొత్తం పంట కొంటుంది. పంట పొలం దగ్గర లేదా దగ్గరి కలెక్షన్ సెంటర్‌లో తీసుకుంటారు.అడ్వాన్స్కొన్ని కంపెనీలు విత్తనం, ఎరువు రూపంలో అడ్వాన్స్ ఇస్తాయి. పంట అమ్మినప్పుడు కట్చే సుకుంటాయి.2.చట్టబద్ధత , రిజిస్ట్రేషన్తెలంగాణ, ఏపీలో కాంట్రాక్టు ఫార్మింగ్ ఒప్పందాన్ని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో రిజిస్టర్ చేయ లి.

**చట్టం ఏం చెబుతోంది?**

2018 "రైతు ఉత్పత్తి వాణిజ్య ఒ వాణిజ్య చట్టం" ప్రకారం: కాంట్రాక్టు ఫార్మింగ్‌కు రిజిస్టర్డ్ అగ్రిమెంట్ తప్పనిసరి. ధర ముందే నిర్ణయించి అగ్రిమెంట్‌లో పేర్కొనాలి. జిల్లా స్థాయి అధికారికి కాపీ ఇవ్వాలి.ఇక్కడ ఏ నిబంధన పాటించడం లేదు. పూర్తిగా చట్ట విరుద్ధం.ప్రభుత్వం వెంటనే స్పందించాలిసీబీసీఐడీ లేదా స్పెషల్ టాస్క్‌ఫోర్స్‌తో విచారణ జరిపించాలి. 10 ఏళ్ల లావాదేవీలపై ఆడిట్ చేయించి రైతులకు నష్టపరిహారం ఇప్పించాలి.

## చరిత్ర తిరగరాయాలి కేసీఆర్‌ను సీఎం చేయాలి

ఉద్యమకారులు, కార్యకర్తలు, నాయకులు పార్టీకి అందించిన సేవలు అమూల్యమని పేర్కొన్నారు. జిల్లాలో 10కు 10 అసెంబ్లీ స్థానాలు గెలుచుకోవడం అవసరమని, అందుకు ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. యువతను చైతన్యవంతం చేయాలని, మండల ఇంచార్జ్‌లకు భవిష్యత్‌లో పార్టీ ప్రాధాన్యత కల్పిస్తుందని తెలిపారు. పార్టీ కార్యకర్తలు, నాయకులు ఎలాంటి కష్టాల్లో ఉన్నా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. పదవులు లేకపోయినా సేవలందిస్తున్న వారికి పార్టీ తగిన గుర్తింపు, అవకాశాలు కలిపిస్తుందని పేర్కొన్నారు. పార్టీ సభ్యత్వ నమోదు లో ప్రతి ఒక్కరూ ఉత్సాహంగా పని చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే హరి ప్రియ, డీసీసీబీ మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, పగడాల నాగరాజు, ఆర్జేసి కృష్ణ, దిండిగల రాజేందర్, ఖమర్, మంజుల, గిరిబాబు, మండల, పట్టణ ఇంచార్జిలు పాల్గొన్నారు.

**హత్య కేసు నిందితుడిని అరెస్ట్**

ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో అతడిని అదుపులోకి తీసుకున్నట్లు వెల్లడించారు.ూశ్రీంశీ క్ష్మఘ్రుు - రైతు ఏడిస్తే రాష్ట్రం బాగుపడదుఈ నెల 15న నిందితుడు మృతురాలిని తన ద్విచక్ర వాహనంపై కృష్ణాపురం సమీపంలోని ఏకాంత ప్రాంతానికి తీసుకెళ్లాడని తెలిపారు. అక్కడ ఇద్దరి మధ్య జరిగిన వాగ్వాదంలో, తమ సంబంధం గురించి తన భార్యకు చెబుతానని మృతురాలు హెచ్చరించడంతో కోపోద్రిక్తుడైన నిందితుడు చున్నీతో ఆమె మెడ బిగించి హత్య చేసినట్లు విచారణలో ఒప్పుకున్నాడన్నారు. ఈ మీడియా సమావేశంలో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ డి. మధు, మధిర రూరల్ ఎస్ఐ బి. లక్ష్మీ భార్గవి పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ కార్యక్రమాలు

**టీ మీడియా,మే20,సింగరేణి(ఖమ్మం):** గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో భారతీయ స్టేట్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ (ఆర్ఎస్ ఈటిఐ) ఖమ్మం- భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు చెందిన నిరుద్యోగ గ్రామీణ యువతకు వివిధ రంగాలలో ఉచిత శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు సంస్థ డైరెక్టర్ తెలిపారు.అనుభవజ్ఞులైన ట్రైనర్లచే ప్రతి నెల వివిధ కోర్సుల్లో శిక్షణ అందించబడుతుందని పేర్కొన్నారు.తదుపరి నిర్వహించనున్న శిక్షణ కార్యక్రమాల్లో భాగంగా బ్యూటీ పార్లర్ మేనేజ్మెంట్ కోర్సు ఈ నెల 22 నుండి ప్రారంభం కానుండగా, కోర్సు వ్యవధి 35 రోజులు ఉంటుందని తెలిపారు. అలాగే టైలరింగ్ మరియు మగ్గం కోర్సులు 25-05-2026 నుండి ప్రారంభమై 31 రోజుల పాటు కొనసాగనున్నాయని వెల్లడించారు.ఈ శిక్షణ కార్యక్రమాలలో ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఈ నెల 23, 24 తేదీలలో వరంగల్ క్రాస్ రోడ్డు వద్ద గల తరుణి హాట్‌కు వెళ్లి కౌశల్ పంజీ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు.శిక్షణతో పాటు ఉచిత యూనిఫార్మ్, ట్రైనింగ్ మెటీరియల్, టూల్ కిట్స్, భోజనం, వసతి సౌకర్యాలు కూడా కల్పించనున్నట్లు తెలిపారు. పూర్తి వివరాల కోసం వరంగల్ క్రాస్ రోడ్డు, తరుణి హాట్ నందు సంప్రదించవచ్చని తెలిపారు. వివరాలకు 6301438045, 9573369281, 9000893352.

# గ్రీన్ ఎనర్జీ వినియోగాన్ని విస్తృతంగా పెంచాలి

**జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

**టి మీడియా, మే 20,ఖమ్మం**

జిల్లాలో గ్రీన్ ఎనర్జీ వినియోగాన్ని విస్తృతంగా పెంచాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో విద్యుత్ శాఖ పనుల పురోగతిపై టీజీఎన్‌పీడీసీఎల్, టీజీ రెడ్‌కో అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష చేశారు.దివాకర టిఎస్ మాట్లాడుతూలి ప్రత్యేకంగా గిరిజన గ్రామాల్లో విద్యుత్ సౌకర్యాలు పూర్తి స్థాయిలో అందుబాటు లోకి రావాలని సూచించారు. అవసరమైన ప్రాంతాల్లో సోలార్ ప్యానెల్‌ల ఏర్పాటు అవకాశాలను పరిశీలించాలని తెలిపారు. మిగిలిన అన్ని హాబిటేషన్లు, గృహాలకు వంద శాతం విద్యుత్ కనెక్టివిటీ కల్పించాలని ఆదేశించారు.

అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలను ప్రత్యక్షంగా సందర్శించి విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయో లేదో పరిశీలించాలని సూచించారు. ప్రస్తుతం జిల్లాలో 52 అంగన్‌వాడీ కేంద్రాల్లో విద్యుదీకరణ పనులు పెండింగ్‌లో ఉన్నాయని, వీటిని అత్యంత త్వరగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు.

అండర్ గ్రౌండ్ విద్యుత్ కేబుల్ లైన్ల పనులను అత్యుత్తమ నాణ్యతతో చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి వంద మీటర్లను ఒక బ్లాక్‌గా గుర్తిస్తూ భవిష్యత్తులో నిర్వహణ, మరమ్మత్తులు అవసరమైన సమయంలో ఖచ్చితమైన ప్రాంతాన్ని సులభంగా గుర్తించే విధంగా వ్యవస్థ రూపొందించాలని సూచించారు.

జిల్లాలో విద్యుత్ స్తంభాలపై కేబుల్, నెట్ లైన్లు ఉండటం వల్ల అంతరాయాలు కలగకుండా సంబంధిత శాఖల మధ్య సమన్వయంతో చర్యలు చేపట్టాలని తెలిపారు. మధిర పట్టణంలో అండర్‌గ్రౌండ్ విద్యుత్ లైన్ల ఏర్పాటులో భాగంగా కేబుల్, ఇంటర్నెట్ సేవల సంస్థలతో సమన్వయ సమావేశం నిర్వహించాలని సూచించారు. విద్యుత్ లైన్లతో పాటు కేబుల్, నెట్ లైన్లను కూడా భూగర్భంలో ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలించాలని ఆదేశించారు. భవిష్యత్తులో మున్సిపల్, త్రాగునీటి, తదితర శాఖల పనుల సమయంలో భూగర్భ విద్యుత్ లైన్లు దెబ్బతినకుండా స్పష్టమైన సూచికలు ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రత్యేక అండర్‌గ్రౌండ్ కంపార్ట్‌మెంట్ కేటాయింపు సాధ్యతను కూడా పరిశీలించాలని సూచించారు.



జిల్లాలో పెరుగుతున్న విద్యుత్ అవసరాలకు అనుగుణంగా అన్ని రంగాలకు సరిపడేలా సబ్‌స్టేషన్ మౌళిక వసతులను నవీకరించాలని కలెక్టర్ ఆదేశించారు. సబ్‌స్టేషన్ నిర్మాణాలకు సంబంధించిన భూసమస్యలను అత్యంత త్వరగా పరిష్కరించాలని, ప్రతి సబ్‌స్టేషన్ పనిని వేగవంతం చేసి నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని సూచించారు.సాంకేతికంగా అనుకూలమైన భూమి అందుబాటులో లేని ప్రాంతాల్లో భూసేకరణ ప్రక్రియ చేపట్టాలని, అవసరమైన అంచనాలు సక్రమంగా పూర్తి చేసి త్వరితగతిన సమర్పించాలని అధికారులకు సూచించారు.

ఖమ్మం జిల్లాలో ఇందిరా మహిళా శక్తి పథకం క్రింద రెండు చోట్ల ఒక మెగావాట్ సోలార్ ప్రాజెక్టులు నిర్మిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఇందులో ఒక ప్రాజెక్టు పూర్తయిందని, రెండవ ప్రాజెక్టు పనులు ఈ నెలాఖరులోగా పూర్తి కావాలని అధికారులను ఆదేశించారు.

మోడల్ సోలార్ విలేజ్ పథకం క్రింద ఖమ్మం జిల్లాలో 27 గ్రామాలను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఇందులో బోనకల్ మండలంలోని 22 గ్రామాలు ఉన్నాయని చెప్పారు. గృహ జ్యోతి పథకం లబ్ధిదారుల ఇళ్లలో 2 కిలోవాట్ల సామర్థ్యంతో సోలార్ వ్యవస్థలు ఏర్పాటు చేస్తున్నామని, ప్రతి ఇంటి ద్వారా సుమారు 240 యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతుందని తెలిపారు. అదనంగా ఉత్పత్తి అయ్యే విద్యుత్‌ను గ్రిడ్‌కు విక్రయించడం ద్వారా ప్రజలకు నెలకు 300 నుండి 400 రూపాయల వరకు ఆదాయం లభించడంతో పాటు ఉచిత విద్యుత్ ప్రయోజనం కూడా అందుతుందని వివరించారు.

మోడల్ సోలార్ విలేజ్‌లలో వ్యక్తిగత గృహాలు, ప్రభుత్వ సంస్థలు కలిపి మొత్తం 9 వేల 418 నిర్మాణాల్లో సోలార్ ప్యానెల్‌ల ఏర్పాటును వచ్చే రెండు నెలల్లో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. 27 గ్రామాల్లో మొత్తం 4,371 మంది రైతులకు సోలార్ పంప్‌సెట్లు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. టీజీ రెడ్‌కో పథకాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించి, గ్రీన్ ఎనర్జీ వినియోగాన్ని మరింత పెంచాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో టీజీఎన్‌పీడీసీఎల్ ఎస్ఈ శ్రీనివాస చారి, టెక్నికల్ డిఈ బాబురావు, డిఈలు రామారావు, నాగేశ్వర రావు, రమేష్, భద్రుపవర్, శ్రీనివాస రావు, రెడ్కో జి.ఎం. అజయ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్, బీజేపీలు బీఆర్ఎస్‌ను దెబ్బతీసేందుకు కుమ్మక్కయ్యాయి

**టీ మీడియా , మే 20 ,ఖమ్మం:**కాంగ్రెస్, బీజేపీలు బీఆర్ఎస్ ను ఏకాకిని చేసే ఏకైక ఎజెండాతో కుమ్మక్కు రాజకీయాలు చేస్తున్నాయని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మండిపడ్డారు.ఎన్ని కుట్రలు చేసినా, కుయుక్తులు పన్నినా ప్రజాబలం దిండిగా ఉన్న బీఆర్ఎస్ ను ఆ రెండు పార్టీలు ఏమి చేయలేవన్నారు.ఖమ్మం తెలంగాణ భవన్ లో ఎమ్మెల్సీ, ప్రధాన కార్యదర్శి, తక్కళ్లపల్లి రవీందర్ రావు అధ్యక్షతన బుధవారం సమన్వయకర్తల సమావేశం జరిగింది.ఈ సమావేశంలో మాజీ లోకసభ సభ్యులు నామ నాగేశ్వరరావు,మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్,మాజీ ఎమ్మెల్యే హరిప్రియ తదితర ప్రముఖులు పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభించే ప్రజా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు హయాంలో రాష్ట్రంతో పాటు ఖమ్మం జిల్లా అన్ని విధాలా అభివృద్ధి జరిగిందని,ఇక్కడ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న ముగ్గురు మంత్రుల దృష్టి కేవలం సంపాదనపైనే తప్ప ప్రజలకు మంచి చేయాలని ఏమాత్రం కూడా లేదన్నారు.బీఆర్ఎస్ పాలనా కాలంలో జరిగిన అభివృద్ధి,ప్రజా సంక్షేమం గురించి చెప్పుకునేందుకు చాలా అంశాలు ఉన్నాయని, కాంగ్రెస్ సర్కారులోఅంతాశూన్యమేనని ఎంపీరవిచంద్ర వ్యాఖ్యానించారు. చట్టసభల్లో మహిళలు, బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ తెలంగాణ తొట్టతొలి అసెంబ్లీ సమావేశాల్లోనే కేసీఆర్ తీర్మానించి కేంద్రానికి సిఫార్సు చేశారని వివరించారు.బీసీలకు 42% రిజర్వేషన్లు అమలు చేస్తామని,ప్రతి ఏటా బడ్జెట్లో 20వేల కోట్లు కేటాయిస్తామని కాంగ్రెస్ హామీనిచ్చి అమలు చేయకుండా ఘోరంగా మోసం చేసిందని ఎంపీ వద్దిరాజు నిశితంగా దుయ్యబట్టారు.ఈ ప్రభుత్వం విద్యార్థులకు ఫీజులు చెల్లించడం లేదని,యువతకు ఉద్యోగాలు లేవని,రైతులు పండించిన పంట కొనుగోళ్లు పూర్తిగా నిలిచిపోయాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.వచ్చేఎన్నికల నాటికిఎంపీ, ఎమ్మెల్యేసీట్లు ఎరుగుతాయని, యువతకు, మహిళలకు మంచి అవకాశాలు లభిస్తాయని ఎంపీ రవిచంద్ర తెలిపారు.తమిళనాడులో యువత సంపూర్ణ మద్దతునివ్వడంతో విజయ్ ముఖ్యమంత్రి అయ్యారన్నారు.బీఆర్ఎస్ కూడా యువతను,మహిళలను మరింత ప్రోత్సహిస్తుందని చెప్పారు.ఇంకా రెండున్నరేళ్ల కాంగ్రెస్ దరిద్రాన్ని అనుభవించక తప్పదని, "రేవంత్ పోవాలి-కేసీఆర్



రావాలి" అని ప్రజలు బలంగా కోరుకుంటున్నారని ఎంపీ రవిచంద్ర చెప్పారు.ఎన్నికల్లో కేసీఆర్ ఎవరికి టిక్కెట్ ఇచ్చినా మనమందరం మరింత క్రమశిక్షణతో,ఐకమత్యంతో ఉమ్మడి జిల్లాలోని ముగ్గురు మంత్రుల గూబ గుయ్యి మనేలా 10కి 10 సీట్లను బీఆర్ఎస్ గెల్చుకునేలా కష్టపడుదామని ఎంపీ వద్దిరాజు గులాబీ శ్రేణులకు పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో నాయకులు దిండిగల రాజేందర్, కూరాకుల నాగభూషణం, ఆర్జేసీ,ఖమర్, పగడాల నాగరాజు, మంజుల,గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ సమగ్రంగా అమలు చేయాలి

**-వ్యవసాయ కూలీల ధర్నా**

**టీ మీడియా,మే20,సింగరేణి/ఖమ్మం**: మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని సమగ్రంగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద బుధవారం భారీ ధర్నా నిర్వహించారు.అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం పిలుపుమేరకు జరిగిన ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో వ్యవసాయ కూలీలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ..కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి నిధులు తగ్గిస్తూ పథకాన్ని బలహీనపరుస్తోందని ఆరోపించారు.2026 సంవత్సరానికి తగిన నిధులు కేటాయించకుండా కేవలం రూ.69 వేల కోట్లు మాత్రమే కేటాయించడం దురదృష్టకరమన్నారు.కొత్తగా తీసుకువచ్చిన "విబిజి రాంజీ బిల్లు" వల్ల ఉపాధి పనులు మరింత ప్రమాదంలో పడతాయని విమర్శించారు.ఉపాధి కార్మికుల పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని, సంవత్సరానికి 200 రోజుల పని కల్పించాలని,రోజుకు రూ.600 కూలి ఇవ్వాలని డిమాండ్ చేశారు.అలాగే పట్టణ ప్రాంతాల్లో కూడా ఉపాధి పనులు కల్పించాలని, వ్యవసాయ కార్మికులకు ప్రమాద బీమా, వేసవి అలవెన్స్‌లు,పెరిగిన పింఛన్లు మంజూరు చేయాలని కోరారు.అనంతరం వివిధ



డిమాండ్లతో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో మాచర్ల భారతి,మెరుగు రమణ,ఎస్. నవీన్ రెడ్డి,నందిపాటి మనోహర్,మధు,యర్రా శ్రీనివాసరావు,తాళ్లపల్లి కృష్ణ, వత్సవాయి జానకిరాములు, కొండబోయిన నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.